తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం

23 జూన్ 2026

పేజీలు : 8

Follow :


# కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ దోపిడీ

○కేసులో మరో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్

○మూడు నకిలీ ఆర్.సి. కార్డులు, ఒక రెడ్ మి మొబైల్ ఫోన్ స్వాధీనం.

○ఇప్పటి వరకు అరెస్ట్ అయిన వారి సంఖ్య 08 కి చేరిక.

○పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ బ్యూరో, జూన్ 22 (జనంసాక్షి) :**

స్థానిక పీఎంజే జ్యువెలరీ షోరూంలో మే 3న జరిగిన సంచలన సాయుధ దోపిడీ కేసులో కరీంనగర్ పోలీసులు మరో కీలక పురోగతి సాధించారు. ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి కీలకమైన ఆధారాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్ట్ అయిన నిందితుల సంఖ్య 8 కి చేరింది.




**నేటితో ముగియనున్న ఐదుగురి కస్టడీ..**

ఈ నెల 17వ తేదీన కోర్టు అనుమతితో ఆరు రోజుల పోలీస్ కస్టడీలోకి తీసుకున్న ఐదుగురు ముఖ్య నిందితుల (ఏ 1 సుబోధ్ సింగ్, ఏ 2 రఘునాథ్, ఏ 3 రావిష్, ఏ 10 అమర్ సింగ్, ఏ 11జైనుల్లాబ్దీన్) కస్టడీ రేపటితో ముగియనుంది. కస్టడీ విచారణలో భాగంగా నిందితుడు రఘునాథ్ ఇచ్చిన సమాచారం మేరకు నేరానికి ఉపయోగించిన టీవీఎస్ అపాచీ బైక్‌ను మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ సమీపం నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**కరీంనగర్ శివారులో ఏడో నిందితుడి అరెస్ట్ - పిస్టల్ స్వాధీనం..**

షోరూంలో కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడిన ఐదుగురిలో ఇప్పటికే ఇద్దరు అరెస్ట్ కాగా, తాజాగా మూడో వ్యక్తి అయిన సూర్యమణి ఏ సనోజ్ కుమార్ (21) ను కరీంనగర్ శివారులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా వచ్చిన సమాచారం ఆధారంగా.. రామడుగు మండల శివారులోని ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్ద గల తాత్కాలిక నిర్మాణ షెడ్ల సమీపంలో కీలక ఆధారాలు సేకరించారు. ?నేరం జరిగిన రోజు నిందితులు ధరించిన 5 జతల దుస్తులు, 3 జతల బూట్లు, మూడు నకిలీ టూ వీలర్ ఆర్‌సి కార్డులు, రెడ్ మి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు, అక్కడే దాచి ఉంచిన ఒక పిస్టల్ , ఒక మ్యాగజైన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



**బీహార్‌లో ఎనిమిదో నిందితుడి అరెస్ట్ - ట్రాన్సిట్ వారెంట్..**

ఈ కేసుతో సంబంధం ఉన్న మరో కీలక నిందితుడు ఎం.డి. ఆదిల్ ఖాన్ ను బీహార్ రాష్ట్రం, పాట్నాలోని పుల్వారి షరీఫ్ వద్ద కరీంనగర్ ప్రత్యేక పోలీస్ బృందం అరెస్ట్ చేసింది. ఇతడిని తెలంగాణకు తరలించేందుకు స్థానిక కోర్టులో ట్రాన్సిట్ వారెంట్ దాఖలు చేసినట్లు సీపీ తెలిపారు. గతంలో అరెస్ట్ అయిన క్రెటా కార్ డ్రైవర్ జైనులబ్దీన్ కు నేరానికి సహకరించేందుకు ఈ ఆదిల్ ఖానే క్రెటా కారును, నిందితులకు తుపాకులను సరఫరా చేసినట్లు విచారణలో తేలింది. ఏ 12 మహమ్మద్ మెహతాబ్ ఖాన్ నిందితులకు సిమ్ కార్డులు అందించినందుకు గాను అరెస్ట్ కాబడి జైలులో ఉన్నాడని ఈ నిందితుడిని పోలీసు కస్టడీకి తీసుకోలేదన్నారు.

ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటటరమణ, టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, బొల్లం



రమేష్, బగ్గని శ్రీనివాస్, తిరుమల్, ప్రకాష్, ఎస్సై శేఖర్, ఇతర పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించిన సీపీ

**కరీంనగర్ బ్యూరో, జూన్ 22 (జనంసాక్షి) :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్-26) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం సీపీ కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమాలల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాల పై అవగాహన సదస్సులు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ, డ్రగ్-ఫ్రీ క్యాంపస్ డిక్లరేషన్ కార్యక్రమాలు, కమ్యూనిటీ విజిలెన్స్ కమిటీల ఏర్పాటు వంటి కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు

○ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర కీలకం..ఎమ్మెల్యే

○ప్రతి ఒక్కరు ఓటు విలువ తెలుసుకోవాలి..




**తిమ్మాపూర్ జూన్ 22..(జనంసాక్షి )**

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.కరీంనగర్ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఓ ప్రవేటు గార్డెన్‌లో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బీఎల్ఓ,సూపర్ వైజర్లకు నిర్వహించి అవగాహన శిబిరానికి ఆయన ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని కలిగి ఉంటుందని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటర్ల జాబితా ఎంతో అవసరమని అన్నారు.ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు చేసుకోవడం ఎంత ముఖ్యమో,జాబితాలోని అర్హులైన వారి పేర్లు తొలగింపునకు గురి కాకుండా చూసుకోవడం అంతే ముఖ్యమన్నారు.కేంద్ర చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.ఓటర్ల పేర్లు జాబితా నుంచి అక్రమంగా తొలగింపునకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడం,తప్పులు ఉండటం లేదా చిరునామా మార్పులు వంటి పొరపాట్లను వెంటనే సవరించుకోవాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడూతూ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవడం, మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలకు సంబంధించి ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. సర్ విధులు నిర్వహించే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ శిబిరంలో తహసీల్దార్లు కర్ర శ్రీనివాస్ రెడ్డి(తిమ్మాపూర్), ఇప్ప నరేందర్ (గన్నేరువరం),సురేష్ (ఇల్లంతకుంట) ,శ్రీకాంత్ (బెజ్జంకి),విజయ్ కుమార్ (మానకొండూర్),కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణితోపాటు పలువురు ఆర్ఐలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం

### జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా.. సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్




**కరీంనగర్ టౌన్, జూన్ 22 ( జనంసాక్షి)** మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతామని నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది ఉద్యోగులు, కార్మికులు ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ శాశ్వత ఉద్యోగ హోదా, కనీస వేతనాలు, ప్రమోషన్లు వంటి హక్కులు ఇంకా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మున్సిపాలిటీలలో నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పారిశుద్ధ్య పనుల సమయంలో తగిన భద్రతా పరికరాలు లేక ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం నుంచి సరైన నష్టపరిహారం అందడం లేదన్నారు. మురికి కాలువలు, మురుగునీటి వ్యవస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈఎస్ఐ విభాగాలను ఏర్పాటు చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ రెండో పీఆర్సీలో కనీస వేతనాన్ని రూ. 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయడంతో పాటు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు అమలు చేస్తున్న విధంగా డీఏను కూడా మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని కోరారు. అనేక మున్సిపాలిటీలలో కార్మికుల వేతనాల నుంచి పీఎఫ్, ఈఎస్ఐ నిధులు మినహాయిస్తున్నప్పటికీ వాటిని సంబంధిత ఖాతాల్లో జమ చేయడం లేదని, దీంతో కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల దహన సంస్కారాల కోసం రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించాలని, ఐఎఫ్ఎంఐఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్లు, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. పంచాయతీల నుంచి మున్సిపాలిటీల్లో విలీనమైన కార్మికులకు గెజిట్ తేదీ నుంచే మున్సిపల్ వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, సహాయ కార్యదర్శి పున్నం రవి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపెల్లి రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కంపెల్లి పోచయ్య, కార్పొరేషన్ కమిటీ అధ్యక్షుడు మనుపాటి మల్లేశం, జంగం రవీందర్, చంద్రకళ, జంగపెల్లి లక్ష్మి, వద్లూరి అంజయ్య, రసపెల్లి సరోజన, రొంటాల భాగ్య, బోళ్ల శ్రీనివాస్, కూర రాజు, ఎర్రళ్ల రాజయ్య, కొలుగురి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం భవనంకు నిధులు మంజూరు చేయాలని

### బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారుకు వినతి



**ఎడపల్లి, జూన్ 22 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం భవన నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు దల్లా సురేష్ మహాజన్ సారథ్యంలో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ సంఘం భవన నిర్మాణం ఇప్పటివరకు పూర్తికాలేదని దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నో ఏళ్ల నుండి వృధాగా పడి ఉన్న అంబేద్కర్ సంఘం భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఉపసర్పంచ్ మచ్కూర్ గంగాధర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మచ్కూర్ మోహన్, ఉపాధ్యక్షులు కే నాగరాజు, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 87వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ టౌన్, జూన్ 22 ( జనంసాక్షి)** కరీంనగర్‌లోని సుభాష్‌నగర్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 87వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల, తంగేళ్ల కిరణ్‌కుమార్‌లతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ నేతాజీ ఆశయాలు, స్ఫూర్తితో అవినీతి, అన్యాయాలకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రగతిశీల నవభారత నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి: డీవైఎఫ్ఐ

### ప్రైవేట్ కళాశాలల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




**కరీంనగర్ టౌన్, జూన్ 22 ( జనం సాక్షి)** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న ఆర్థిక దోపిడీని అరికట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నరేష్ పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. అడ్మిషన్ ఫీజులు, ప్రత్యేక ఫీజుల పేరుతో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఒకచోట అడ్మిషన్లు నిర్వహించి మరోచోట తరగతులు నిర్వహించడం, ఫీజులు తిరిగి ఇస్తామని చెప్పి మాట తప్పడం వంటి ఘటనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఫెన్స్ కోచింగ్, ఎన్‌డీఏ శిక్షణ పేర్లతో తప్పుడు ప్రచారాలు చేస్తూ కొన్ని సంస్థలు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయని నరేష్ పటేల్ ఆరోపించారు. సరైన అనుమతులు, అర్హత కలిగిన అధ్యాపకులు, మౌలిక వసతులు లేకుండానే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆకాశ్, కోట, గ్రావిటీ, బన్సల్, ర్యాంక్ ఫోర్డ్ వంటి అకాడమీలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ఆయా అకాడమీల ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం డీవైఎఫ్ఐ నాయకులు డీఐఈఓ కార్యాలయ పరిపాలన అధికారి సుధాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి. సురేష్, ఉపాధ్యక్షులు ఏ. భాస్కర్, కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు అకల్ సింగ్, తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎండపల్లి మండల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### యోగ ప్రాముఖ్యతను వివరించిన ప్రధానోపాధ్యాయులు దాశెట్టి రవీందర్ రెడ్డి

### ఉత్సాహంగా యోగాసనాలు వేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు



**ఎండపల్లి: జగిత్యాల జిల్లా , జనంసాక్షి :** ఎండపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా డే కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి వివిధ రకాల యోగాసనాలను ప్రదర్శిస్తూ చురుగ్గా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్.ఎం) దాశెట్టి రవీందర్ రెడ్డి గారు పాల్గొని విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగ అనేది భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలలో అత్యంత ముఖ్యమైన భాగమని ఆయన కొనియాడారు. నిత్యం యోగా సాధన చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభించడంతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగం రమేష్, మొగురం శ్రీధర్, సుబ్బని తిరుపతి, పరిసే రాజశేఖర్, రాజోజి శ్రీదేవి, సంధ్య, పుష్పలతలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వీణవంక పోతిరెడ్డిపల్లి పేరు మీద ఉన్న ఇసుక క్వారీని కొండపాక గ్రామానికి మార్చాలని కలెక్టర్ చిత్రమిశ్రా కు వినతి పత్రం అందజేత



**వీణవంక జూన్ 22 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి పేరుమీద ఉన్న ఇసుక క్వారీని కొండపాక గ్రామానికి మార్చాలని కోరుతూ కొండపాక గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు సోమవారం రోజున కరీంనగర్ ప్రజావాణిలో కలెక్టర్ చిత్ర మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండపాక రెవెన్యూ పరిధిలోని మానేరువాగుపై ఇసుక క్వారీ ఏర్పాటు చేసి పోతిరెడ్డిపల్లి పేరు మీద నడుపుతున్నారని అన్నారు. దీంతో కొండపాక గ్రామస్థులం ఉపాధి కోల్పోతున్నామని,పోతిరెడ్డిపల్లి నుండి కొండపాక పేరుమీద మార్చి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ చిత్ర మిశ్రాకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఉపసర్పంచ్ పూరెళ్ళ కుమార్,వార్డు సభ్యులు దాట్ల శ్రీనివాస్,కత్తి సురేష్,కొలుగూరి రాజేశ్,కె. తిరుపతి,నల్లగాశ కుమారస్వామి,కాసర్ల అనిల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా మైలపట్నం కార్యక్రమం..

❍ ప్రతి గడప నుండి నీళ్లబిందెలతో వచ్చి ప్రత్యేక పూజలు.. ❍ జై పెద్దమ్మతల్లి అంటూ మార్మోగిన నినాదాలు...

**చిగురుమామిడి జూన్ 22(జనంసాక్షి):** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కోటి యాభై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మైలపోలు కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెరుకు సంజీవ్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే మహిళలు ప్రతి గడప నుండి నీటి బిందెలతో ర్యాలీగా డప్పు చప్పుల్లు,వాయిద్యాల నడుమ ఆలయానికి రాగా భక్తుల కోలాహలంతో మైలపోలు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కాకిపడిగల బృందం రెడ్డబోయిన గంగారం ఆధ్వర్యంలో మైలపట్నం వేసి కథ రూపంలో భక్తులకు వివరించారు. పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టకు వారం రోజుల ముందు ప్రజలంతా బాగుండాలనే ఒక ఆనవాయితీతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 24న బుధవారం పోచమ్మ బోనాలు,29న విగ్రహ ప్రతిష్ట, జులై 1న పెద్దమ్మ తల్లికి బోనాలు,జూలై 2న అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమంతో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ముగుస్తుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్,సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,మాజీ పెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య,కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్, జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు,మల్లం సదానందం,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశురాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్ ,పెసరి శ్రీనివాస్ ,మల్లం సతీష్ కుమార్,మల్లం కుమారస్వామి, బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి,చెరుకు రమేష్,పొగాకుల సదానందం సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## యువత లక్ష్యసాధన కు కృషి చేయాలి

**చొప్పదండి ,జూన్ 22 (జనం సాక్షి):** యువత తమ లక్ష్యాల సాధన పై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని ఎస్సై నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లొ ఆంటీ డ్రగ్స్ అవర్ నెస్ వీక్ లో భాగంగా మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు .కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద మాదక ద్రవ్యాల కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రత్నాకర్, ప్రిన్సిపల్ వెంకటరమణ విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మరోసారి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సాయిబాబా గౌడ్..



ఆర్మూర్, జూన్ 22 ( జనంసాక్షి): ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్ కు మరోసారి బాధ్యతలను అప్పగించినట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకుడిగా కొనసాగుతూ,పట్టణ పరిధిలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సందర్భంగా మరోసారి బాధ్యతలను అప్పగించారు. ఈ నియామకంపై నూతన పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్,సీఎం రేవంత్ రెడ్డికి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు,ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ వినయ్ రెడ్డికి,రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులకు,సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సాయిబాబా గౌడ్ నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా కాంతి హై స్కూల్ పాఠశాల 27వ వార్షికోత్సవం

**ఆర్మూర్, జూన్ 22 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణం లోని కాంతి హైస్కూల్ పాఠశాల 27వ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా చిన్నారి బాల బాలికలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులందరికీ సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లలందరికీ స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా కాంతి హై స్కూల్ కరస్పాండెంట్,ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో 1999 వ సంవత్సరంలో ఎన్నో ఆశయాలతో విద్య అభివృద్ధే ధ్యేయంగా గట్టి దృఢ సంకల్పంతో విద్యా పరిమాణాలకు అనుకూలంగా, పాఠశాలను స్థాపించి నేటికి 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా,విద్యారంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తూ, నాణ్యమైన పద్ధతిలో విద్యాబోధన పరికరాలను తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. కాంతి పాఠశాలలో గత 27 సంవత్సరాలుగా విద్య, సాంస్కృతిక, క్రీడారంగంలో విశేష స్పందన అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిందని విద్యార్థిని విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు, కాంతి హై స్కూల్ మేనేజ్మెంట్ పాల్గొన్నారు.




## ఈ నెల 25 వ తేదీన నిర్వహించనున్న నశా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీని విజయవంతం చేయాలి

**జూనియర్ కళాశాల మైదానం నుండి కలాభారతి వరకు ర్యాలీ**

**ఉదయం 10.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 22 (జనంసాక్షి)** సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూమాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ఈ నెల 25న నిర్వహించనున్న నశా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జూన్ 25న కామారెడ్డి పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ సూచించారు. జూనియర్ కళాశాల మైదానం నుండి కళాభారతి వరకు ఉదయం 10.00 గంటలకు నిర్వహించే ఈ ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కాస్లాబాద్ లో బాలల గ్రామసభ..

## అంగన్వాడి విద్యార్థుల సామూహిక అక్షరాభ్యాసం..

పెద్ద కొడప్గల్ జూన్ 22 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం సర్పంచ్ చైతన్ యాదవ్ అధ్యక్షతన బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జీపీడీపీ ప్రణాళికలో భాగంగా పాఠశాల మౌలిక సదుపాయాలపై చర్చించారు. పోలీస్ సిబ్బంది హాజరై ఫోక్సో చట్టం, బాలల హక్కుల గురించి తెలియజేశారు. తదనంతరం అంగన్వాడి విద్యార్థులకు ప్రభుత్వం అందించే దుస్తులను పంపిణీ చేసి సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివాజీ, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు మృతి పిల్లలు అనాథలు

**ముస్తాబాద్ జూన్ 22 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బాలసాని బాలరాజు 40, ఉరి పెట్టుకొని మృతి చెందినట్లు ఫిర్యాదు దారుడు గడ్డం సత్తయ్య చెప్పిన విరాల ప్రకారం మృతి ని భార్య నాలుగు సంవత్సరాల క్రితం క్యాన్సర్ చికిత్స పొందుతూ 10 లక్షల వరకు అప్పులు అయినాయి ఎలా తీర్చాలో మృతుడు మానసిక ఒత్తిడికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి నుండి వెళ్లి రావి చెట్టుకు తను ఉరివేసుకొని చనిపోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై జ్యోతి చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది అన్నారు.



## వావిలాల పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన హుజురాబాద్ డిప్యూటీ డి యం ఎ హెచ్ ఒ.

**జమ్మికుంట, జూన్ 22 (జనం సాక్షి):** జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హుజురాబాద్ డిప్యూటీ డి ఎంఎ హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం ఎ హెచ్ ఓ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రికార్డ్స్, రిజిస్టర్స్ పరిశీలించామన్నారు. అదేవిధంగా ఫార్మసి గదిని పరిశీలించి, తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించామన్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తగా ప్రణాళికలు తయారు చేసుకొని,వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది అందరూ సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించామన్నారు. ప్రభుత్వ దావఖానాలలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జాతీయ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి పి హెచ్ సి టార్గెట్స్ ను రీచ్ కావాలన్నారు. ఈ నెల 28 ఆదివారం రోజున జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వరుణ,డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, రజిత, కవిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రమదానం

**పాల్గొన్న రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**



**కమ్మర్పల్లి జూన్ 22(జనంసాక్షి)** మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో మహిళా సంఘ భవనంలో పేరుకుపోయిన చెత్త చేదారమును సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమము నిర్వహించిగా రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొని స్వయంగా చెత్త చెదరాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిది ప్రభుత్వంపై ఆధారపడకుండా అందరము కలిసి మన సమస్యలను వీలైనంత వరకు మనమే తీర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈరోజు చేసిన శ్రమ దానం వలన మహిళా సంఘం భవనం సమావేశానికి వీలు లేకుండా ఉన్నటువంటి పరిస్థితిని అందరం కలిసి ఒకే రోజు ఎంతో శుభ్రంగా సమావేశాలు నిర్వహించడానికి అనుకూలంగా మార్చగలిగామని ఇదే స్ఫూర్తితో గ్రామంలోని సమస్యలను కూడా ప్రభుత్వంపై ఆధారపడకుండా సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,మాజీ అధ్యక్షుడు సుంకట్ రవి,కిసాన్ కేత్ అధ్యక్షుడు పడిగేల ప్రవీణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జేడి మధులత శ్రీనివాస్,జిల్లా నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్,అమీర్ నగర్ సర్పంచ్ పూరే నీలవేణి దశరథ్,సర్పంచ్ భూమారెడ్డి, ఇనాయత్ నగర్ సర్పంచ్ బానవత్ రాములు,ఉప సర్పంచ్ అనిల్ కుంట ఆనంద్,గ్రామ శాఖ అధ్యక్షులు కందరి భూమరెడ్డి,క్యాతం గంగారెడ్డి,పుప్పల నర్సయ్య,కానూరు లింబాద్రి, రాజుల రమేష్, శ్రావణ్,రాజేశ్వర్,శ్రీనివాస్, గంగారం,లక్ష్మి నర్సయ్య మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వమే

**యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్**

**కమ్మర్పల్లి జూన్ 22(జనంసాక్షి)**

ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వమే ఈ ప్రభుత్వం యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి పాత విధానంలోనే యూరియాను రైతులకు అందించాలి అన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా యూరియా యాప్ ధ్వారా రైతులు పడుతున్న కష్టాన్ని చూసి బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతుల పక్షాన ధర్నాలో నిర్వహించిన ప్రజా ప్రభుత్వ మని చెప్పుకునే ఈ ప్రభుత్వం స్పందించకపోవడంతో మండలంలోని ఉప్లూర్ గ్రామ రైతులు స్వచ్ఛందంగా యూరియా కొరకు మండల కేంద్రంలో ధర్నాకు సన్నద్ధమవుతున్నారని తెలిసి పోలీసులు కేవలం ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులైన రేగుంట దేవేందర్,బద్దం చిన్న రెడ్డి, పిప్పర అనిల్,కమ్మర్పల్లి ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, అవారీ మురళి ,ఇతర నాయకులను సోమవారం తెల్లవారుజామున 3:00 సమయంలో ఇళ్లల్లోకి వచ్చి అరెస్ట్ చేసి ముప్కాల్ పోలీస్ స్టేషన్కు తరలించడం చట్ట విరుద్ధమని అన్నారు. అరెస్టు చేసిన వారిని మధ్యాహ్నం విడుదల చేయగానే కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్కు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు పిలుపు ఇవ్వలేదు మమ్మల్ని ఎందుకు అరెస్టు చేశారని కమ్మర్పల్లి ఎస్ఐ సిహెచ్.సతీష్ ను ప్రశ్నించగా ఎస్సై సరైన సమాధానం ఇవ్వకుండా పై అధికారుల ఆదేశాల మేరకు బైండోవర్ చేశామని తెలిపారనీ అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు అరెస్టులు,కేసులు కొత్త కాదని యూరియా యాప్ రద్దు చేసే వరకు రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు.

## మురికి కాలువల పరిష్కారం చూపిన ఎంపీడీవో





**రాయికల్ జనం సాక్షి :**జగిత్యాల జిల్లాలో రాయికల్ మండల పరిధిలోని మైతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మూడవ వార్డు లో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మూడవ వార్డు ప్రజలకు ఈ రోజు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామానికి వచ్చి వార్డు లో ఉన్నటువంటి మురికి కాలువలు పరిశీలించి పరిష్కారానికి మార్గం చూపారు. కొద్దిపాటి వర్షం కురిసిన కానీ అక్కడ ఉన్నటువంటి ఇండ్ల లోనికి మరియు అక్కడ ఉన్న పెంట కుప్పలు మరియు ఇతర ఖాళీ స్థలంలో వర్షం నీరు నిండి శ్రీ ఇండ్ల లోనికి భారీగా వర్షపు నీరు చేరడంతో అక్కడ ఉన్నవారు రోగాల బారిన పడి నానా అవస్థలు ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల లోని కొన్ని చోట్ల వస్తువుల పరికరాలు చెడిపోయి. మరియు అక్కడి ప్రజలు రోగాల భారిన పడి దవాఖన లలో ఉండి కూడ చికిత్సలు తీసుకోవడం జరిగింది...వర్షాలు పడితే అక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బందులు అవుతుందని వర్షం కారణంగా ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు వీలుగా మురికి కాలువలు నిర్మించి నట్లు అయితే ప్రజలు ఆరోగ్యం ఎలాంటి రోగాల పాలు కాకుండా అందరూ బాగుండలని కోరుకుంటు. మూడవ వార్డు లో గత పాలకులు మురికి కాలువలు నిర్మించి పూర్తిగా రోడ్డు కు అనుకోని ఉన్నటువంటి మురికి కాలువలో కలువకుండా వదిలేసి ఉన్నటువంటి మురికి కాలువ ఈ రోజు పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. వారికి గ్రామంలో ఉన్న ప్రజలు మరియు మూడవ వార్డు సభ్యురాలు అనుమల్ల రమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్. మాజీ జడ్పిటిసి గోపి మాధవి రాజారెడ్డి ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్ వార్డు సభ్యులు యాదవ సంఘం అధ్యక్షులు బుస గంగా మల్లయ్య .అనుమల్ల రమ బతిని శ్రీనివాస్ తోగిటి నవీన్. బూపెల్లి పరమేష్. కొల్ల ప్రమీల నారాయణ. నాయకులు డాక్టర్ పాలడుగు లింగారెడ్డి. మిట్ట పెల్లి ప్రభాకర్. మ్యాకల రాజేషం. కొల్లవేణుగోపలు. అనుమల్ల సత్యనారాయణ. రామిరెడ్డి. పంచాయతీ కార్యదర్శి బంధారపు మహేష్. పంచాయతీ వర్క్ ఇన్స్పెక్టర్ అజయ్. తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపు యజమానులకు సమీక్ష సమావేశం నిర్వహించిన ఏ ఓ.యోగిత



**కథలాపూర్, జూన్ 22(జనం సాక్షి )** కథలాపూర్ మండలంలోని సోమవారం రోజున మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మండలంలోని విత్తన పురుగు మందుల యజమానులకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. యోగిత ఏవో మాట్లాడుతూ రేపు అనగా మంగళవారం రోజున రైతు నేస్తం కార్యక్రమం భాగంగా కథలాపురు మరియు అంబారి పేట గ్రామాల రైతు వేదికలలో విత్తనమేల కార్యక్రమం నిర్వహించబడును. దీనిలో వివిధ కంపెనీలకు చెందిన అటువంటి వివిధ రకాల విత్తనాలు ప్రదర్శనలు భాగంగా అందుబాటు అందుబాటులోకి తీసుకువస్తాము అదేవిధంగా నానో డిఏపి, నానో యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుంది. రైతు సోదరులు వీటిని పరిశీలించి కొనుగోలు చేయవచ్చును. మరియు కథలాపూర్ మండలంలోని డీలర్లకు కథలాపూర్ రైతు వేదికలో టాస్క్ ఫోర్ టేక్ అధికారులు సమీక్షా నిర్వహించడం జరిగింది. ఇందులో డీలర్లు వ్యవసాయ అధికారి ని రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది డీలర్లకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ప్రతి ఒక్క డీలర్ వారికి సంబంధించిన ఫర్టిలైజర్ సీడ్ వేస్ట్ సైడ్ యొక్క లైసెన్సు బిల్ బుక్స్ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మొదలగునవి సక్రమంగా నిర్వహిస్తూ అందుబాటులో ఉంచాలని సూచించడం జరిగింది.

## మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

**అగ్ని ప్రమాదంలో తాటి చెట్లు దహనం**

**చొప్పదండి, జూన్ 22 (జనం సాక్షి):**

చొప్పదండి పట్టణంలోని కుడి చెరువు కట్ట సమీపంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి స్మోకింగ్ చేసి పడేయడంతో గాలి తీవ్రతకు మంటలు వేగంగా వ్యాపించి కట్టను ఆనుకొని ఉన్న దాదాపు 20కి పైగా తాటి చెట్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ మంటలు గాలికి అగ్గి రవ్వలు సమీపంలోని ఇండ్లలోకి ఎగిరి పడడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న చైర్ పర్సన్ వడ్లూరి సరిత– శ్రీనివాస్ ,వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస –గంగయ్య లు ఫైర్ ఇంజన్ కి సమాచారము ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలం కి సకాలంలో చేరుకోకపోతే ఈ మంటలు ఇండ్లలోకి వ్యాపించి తీవ్ర ప్రమాదం జరిగేదని స్థానికులు పేర్కొన్నారు.



ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టిన అగ్నిమాపక శాఖ సిబ్బందికి, సహకరించిన స్థానిక ప్రజలకు మున్సిపల్ చైర్ పర్సన్ సరిత కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగం లేక మనస్తాపం..

**అటవీ ప్రాంతంలో యువకుడి ఆత్మహత్య**



**సిరికొండ జూన్ 22 (జనం సాక్షి):**

సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన దొమ్మటి నితిన్ గౌడ్ (27) ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, నితిన్ కొంతకాలంగా ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు కూడా ఆశించిన విధంగా లేకపోవడంతో మానసిక ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన నితిన్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి చేరుకుని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం సుమారు 6:45 గంటల సమయంలో అటవీ ప్రాంతానికి వెళ్లిన కొందరు స్థానికులు చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని గమనించి వెంటనే గ్రామస్థులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు నితిన్ మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మృతుడు నితిన్ తల్లిదండ్రులు రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ అవకాశం రాకపోవడం వల్లే నితిన్ ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నాడని స్థానికులు పేర్కొన్నారు. యువకుడి ఆకస్మిక మృతితో గడ్కోల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్

**-మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**-విద్యార్థులకు అవగాహన కల్పించిన మోడల్ స్కూల్**

**యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్**

**శంకరపట్నం, జూన్ 22 (జనంసాక్షి):**

శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా సోమవారం యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల నిర్మూలనకు బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే మంచి అలవాట్లను అలవరచుకొని, ఎలాంటి వ్యసనాలకు లోనుకాకుండా లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని సూచించారు. దేశ యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ "నషా ముక్త్ భారత్" నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలను వినియోగించబోమని ప్రతిజ్ఞ చేయించారు.

మధ్యాహ్న భోజన విరామం అనంతరం శంకరపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ శేఖర్ రెడ్డి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులు గంజాయి సహా అన్ని రకాల మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణ, నిబద్ధత, పరస్పర గౌరవంతో విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో "స్నేహిత" కమిటీ, "ప్రహరీ క్లబ్" కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, అవసరమైన సమయంలో వాటి సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్‌తో పాటు ఉపాధ్యాయులు రాజు, మహేందర్, సతీష్, శివశంకర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.



# ప్రభుత్వ భూమిలో బోర్డు పాతడానికి వచ్చిన అధికారాన్ని అడ్డుకున్న రైతులు



**ముత్తారం జూన్ 22(జనంసాక్షి)**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు సిబ్బంది సరిహద్దు బోర్డు పాతడానికి రావడంతో రైతులు అడ్డుకుని ఉద్రిక్తతకు దారితీసింది. దశాబ్దాలుగా సర్వే నెం. 144,145 లోని అనేక ఎకరాల ప్రభుత్వ భూమిని ధర్యాపూర్ గ్రామ రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ భూమిని ప్రభుత్వం 40 సంవత్సరాలుగా భూమిని లక్షల రూపాయలను ఖర్చు చేసి సాగు చేసుకుంటుంమని రైతులు చెబుతున్నారు. సోమవారం ఉదయం ముత్తారం తహశీల్దార్ ఆదేశాలతో రెవిన్యూ అధికారులు సిబ్బందితో కలిసి "ఇది ప్రభుత్వ భూమి, ఆక్రమించరాదు" అనే హెచ్చరిక బోర్డు పాతడానికి వచ్చారు. దీంతో పొలాల్లో పనిచేస్తున్న రైతులు పనిముట్లు వదిలేసి అక్కడికి చేరుకున్నారు."మాకు నోటీసు ఇవ్వకుండా, బోర్డు పాతితే మేం ఎక్కడికి పోవాలి? తరతరాలుగా సాగు చేసుకుంటున్నాం.గ్రామ రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి, తర్వాత బోర్డు పెట్టుకోండి" అంటూ రైతులు బోర్డు పాతనివ్వకుండా అడ్డుకున్నారు. రైతులు మాట్లాడుతూ, "ఈ భూమి తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయి. ఆత్మహత్యలే శరణ్యం" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న పోలీస్ అధికారులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని రైతులను, అధికారులను సంయమనం పాటించాలని సూచించారు. రెండు, మూడు గంటల పాటు వాగ్వాదం నడిచింది.చివరికి రెవిన్యూ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు సరిహద్దు గుర్తింపు కోసం బోర్డు పెడుతున్నామని, ఎవరినీ వెంటనే ఖాళీ చేయించడం లేదని వివరించారు. నష్టపరిహారం అంశంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. బోర్డును అక్కడ పెట్టకుండా తిరిగి తీసుకెళ్లారు. ఈ సంఘటనపై రైతు సంఘం నేతలు, నాయకులు స్పందిస్తూ, గ్రామ రైతులకు న్యాయమైన పరిష్కారం చూపాలని,లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, గాధం శ్రీనివాస్, తిత్తుల తిరుపతి,జంగ స్వామి,రామగాళ్ల మధుకర్, తాత బాలు,తిత్తుల శ్రీనివా(సాజేశం రాపెల్లి సంతోష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు సమాజాన్ని సైతం ఛిన్నాభిన్నం చేస్తాయి..

- మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే..
- వ్యసనాలకు బానిస కావద్దు.
- మాదకద్రవ్యాల రహిత మండలమే లక్ష్యం...
- విద్యార్థులకు అవగాహన...



**తిమ్మాపూర్ జూన్ 22..(జనంసాక్షి )**
కరీంనగర్ జిల్లా,తిమ్మాపూర్ మండలం లోని రామకృష్ణ కాలనీలో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 'నషాముక్త్ భారత్ అభియాన్' (వ్యసన రహిత భారతం) వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జూన్ 17 నుండి 26 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా,విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల అవగాహన కల్పించారు.ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావంతో యువత,విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దురలవాట్ల బారిన పడకుండా విద్యార్థులను అప్రమత్తం చేయడం,వారిలో నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు."మాదకద్రవ్యాలు కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, కుటుంబాలను, సమాజాన్ని సైతం ఛిన్నాభిన్నం చేస్తాయనీ, తిమ్మాపూర్ మండలాన్ని మాదకద్రవ్యాల వినియోగ రహిత మండలంగా మార్చేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలి" అని పిలుపునిచ్చారు. ఎలాంటి ఒత్తిడికైనా లోనై తప్పుడు మార్గంలోకి వెళ్లవద్దని,ఏదైనా సమస్య ఉంటే పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మిషన్ వాత్సల్య ప్రతినిధి సాదినేని రమేష్,చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి సుందరగిరి సాయి కిరణ్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం.. హాస్టల్ విద్యార్థులకు బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు, కార్పెట్ల పంపిణీ



**సిరికొండ జూన్ 22 (జనం సాక్షి):**
సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & జూనియర్ కళాశాల వసతి గృహంలో విద్యార్థుల సౌకర్యార్థం బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు, కార్పెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ రవీందర్‌రావు హాజరై విద్యార్థులకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.సర్పంచ్ మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తని, వారు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉపసర్పంచ్ గ్యామ శోభన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన వసతి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యార్థుల సంక్షేమానికి చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.వీడీసీ చైర్మన్ దేగం సాయన్న మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. వసతి గృహంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునే వాతావరణం కల్పించేందుకు పాఠశాల యాజమాన్యంతో కలిసి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. హాస్టల్‌లో కోతుల బెడద ఉన్న విషయాన్ని గుర్తించి, ఆ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటి వాతావరణాన్ని గుర్తుచేసేలా సురక్షితమైన, సౌకర్యవంతమైన వసతి కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేస్తోందన్నారు. పంపిణీ చేసిన బెడ్‌షీట్లు, బ్లాంకెట్లు, కార్పెట్లు విద్యార్థుల దైనందిన అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.పంపిణీ కార్యక్రమం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ తమకు అవసరమైన సామగ్రిని అందించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రావు, ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, సర్పంచ్ మల్లెల సాయి చరణ్, ఉపసర్పంచ్ గ్యామ శోభన్, వీడీసీ చైర్మన్ దేగం సాయన్న, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్, కేర్‌టేకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ప్రికాస్ట్" ప్రహరీ గోడ నిర్మాణానికి "సర్వే..

**మెట్ పల్లి, జూన్ 22 (జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రికాస్ట్ ద్వారా ప్రహరీ గోడ నిర్మాణానికి సర్వే చేసి నివేదికను సమర్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఇటీవల మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు మౌఖిక సూచనలు ఇచ్చిన నేపథ్యంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస గౌడ్ సహకారంతో కళాశాలలో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్నలతో పాటు స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కళాశాలలో ఒక్కొక్క అడుగునకు 60 రూపాయల అంచనా వ్యయంతో మొత్తం 3488 అడుగుల పొడవుతో,6 అడుగుల ఎత్తుతో "ప్రికాస్ట్" ద్వారా ప్రహరీ గోడను నిర్మించటానికి దాదాపు 2 లక్షల 9 వేల 280 రూపాయల ఖర్చు అవుతుందని,దానికి సీనరేజ్ ఛార్జీలు, డీ ఎం ఎఫ్ టీ, ఎస్ ఎం ఈ టీ, పర్మిట్ ఫీజు వంటి అన్ని రకాల పన్నులు కలిపి మొత్తం 2 లక్షల 60 వేల రూపాయలు ఖర్చు అవుతుందని మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ నాగేశ్వర్ రావు సమక్షంలో ఇంజనీరింగ్ సిబ్బంది అంచనా వేశారు. ఈ అంచనా వ్యయం కాపీని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించామని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు.సర్వేకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రీకాస్ట్ తో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి,విద్యార్థుల కష్టాలను తొలగించాలని కళాశాల ప్రిన్సిపాల్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి
- కలెక్టర్ తో కలిసి నగరంలో విస్తృత పర్యటన



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 22 జనంసాక్షి :**
జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగరంలో ఎక్కడ కూడా పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని నివాస ప్రాంతాలు, ప్రధాన రహదారులలో మురుగు జలాలు, వర్షపు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులతో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సోమవారం ఉదయం నగరంలోని ఆయా ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. బోధన్ రోడ్, ఖిల్లా రోడ్డు, ఫ్రూట్ మార్కెట్, దేవీ థియేటర్ చౌరస్తా, ఖలీల్ వాడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్ తదితర ప్రాంతాలను సందర్శించారు. స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు భవన సముదాయాన్ని యుద్ధప్రాతి పదికన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటు లోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రధాన మార్గాలలోని డ్రైనేజీలను పరిశీలించి, చెత్త చెదారం పేరుకుపో కుండా వెంటవెంటనే శుభ్రం చేయించాలని, వర్షపు జలాలు నిలువ ఉండకుండా సాఫీగా ముందుకు ప్రవహించేలా డ్రైనేజీలపై గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. వానల వల్ల రోడ్లపై ఏర్పడే గుంతలను వర్షాకాలం అనతరం తక్షణమే పూడ్చివేయించా లని, అవసరమైన చోట డ్రైనేజీల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలంలో నగర ప్రజలు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా మంచినీటి సరఫరా తీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా, విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు ఆరంభం నుండే నాణ్యమైన విద్యను బోధించాలని ఈ సందర్భంగా హితవు పలికారు.పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఈసారి నగరంలోని అన్ని డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఒక్కో సర్కిల్ వారీగా 60 డివిజన్లలో డ్రైనేజీలు, రోడ్ల ను శుభ్రం చేయడం, చెత్తను తరలించడం, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను శుభ్రం చేయడం వంటి పనులు పూర్తయ్యాయని అన్నారు. సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో మురుగు కాలువల్లో పూడికతీత పనులను కూడా వేగవంతంగా జరిపిస్తున్నా మని, అవకాశం ఉన్న చోట జేసీబీల ద్వారా, మిగితా చోట్ల పారిశుద్ధ్య కార్మికులతో డీసిల్టింగ్ పనులు జరిపిస్తున్నామని తెలిపారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కార్పొరేటర్ షకీల్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## జంగపల్లి విద్యార్థుల ప్రతిభ, ఆర్థిక చేయూత



**గన్నేరువరం, జూన్ 22 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం జంగపల్లి ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ఎస్ఎస్ సి చదివిన విద్యార్థిని ఎర్ల దీక్షితకు గణిత ఉపాధ్యాయులు శ్రీ వాల శంకర్ రావు చొరవతో గంగిపల్లి గ్రామ వాస్తవ్యులు, వ్యాపారవేత్త వాల లక్ష్మి - ప్రసాద రావు గార్లు ఉన్నతవిద్య కోసం 50,000 రూ"ల విరాళాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా 2025-26 ఎస్ ఎస్ సి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపిక అయిన ఐదుగురు విద్యార్థులు చొక్కల్ల వర్షిణి, యాశ్వాడ సాత్విక, బోడ హాసిని, గుంటుక వినయ్, అనుమాసుల అక్షరలను పాఠశాల హెచ్ఎం కొత్తపల్లి శారద అభినందించి ,సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంగపల్లి సర్పంచి తాడూరి కరుణశ్రీ వెంకట రమణారెడ్డి, ఉపసర్పంచ్ మాంకాలి ప్రభాకర్ ట్రిబుల్ ఐటీ కి ఎంపిక అయిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, ఒక్కొక్క విద్యార్థికి 2000 రూ"ల చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందించి హెచ్ఎం, ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి ఎస్ ఎస్ సి మొదటి స్థానం (572మార్కులు) సాధించిన వర్షిణికి 3,116 రూ"లు, రెండవ స్థానం(563) సాధించిన సాత్వికకు 2,116 రూ"ల చొప్పున నగదు ప్రోత్సాహం అందించారు. ఆర్థిక సహాయం అందించిన ,శ్రీ వాల లక్ష్మి ప్రసాదరావు లను విద్యార్థులు, గ్రామస్థుల సమక్షంలో హెచ్ఎం శారద, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## జమ్మికుంట మండలంలోని రైతు వేదికల్లో "రైతు విత్తన మేళ" కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్..

**జమ్మికుంట, జూన్ 22 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 23.06.2026 నుండి 30.06.2026 వరకు రైతు వేదికల్లో "రైతు విత్తన మేళ" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు నుండి అందుబాటులో ఉన్న రకాలను రైతువేదికలో ఉంచుటకు సంబంధిత విత్తన డీలర్లను ఆదేశించామన్నారు.రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించడనీ కొరకు ఈ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా కోరుతున్నామన్నారు. అలాగే యూరియా బుకింగ్ యాప్ లో బస్తాలను బుకింగ్ చేసుకోవడానికి నేటి నుండి అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు గత యాసంగి లో యూరియా బుకింగ్ చేసిన మొబైల్ నెంబర్ తో యాప్ లో లాగిన్ అయ్యి ముందుగా తన పట్టపాస్ బుక్ లో ఉన్న సాగు విస్తీర్ణనీ లో తను సాగు



చేస్తున్న ఒక పంటను నమోదు చేయాలన్నారు.ఒక వేళ రైతు రెండు పంటలను సాగు చేస్తే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటను నమోదు చేయాలన్నారు.కౌలు చేస్తున్న రైతులు లేదా పట్టాదారు చనిపోయిన సందర్భంలో టీనేంట్ రిజిస్ట్రేషన్ ఆప్షన్ ద్వారా పట్టాదారు ఓటిపి తో రిజిస్టర్ అయి ఒక పంట కాలానికి యూరియా బస్తాలను బుకింగ్ చేసుకొనవచ్చునన్నారు. యూరియా బస్తాల బుకింగ్ ఎవరి స్మార్ట్ ఫోన్ తో నైనా చేసుకో వచ్చునని,రైతుకు తప్పనిసరిగా స్మార్ట్ ఫోన్ అవసరం లేదన్నారు.యూరియా బుకింగ్ సమస్య ఉన్నప్పుడు మండలంలోని ఏ ఎరువుల దుకాణదారుల వద్దనైన బుకింగ్ సహాయం కొరకు సంప్రదించవచ్చునని తెలిపారు.

## జిల్లా కలెక్టర్ కు అధికారుల శుభాకాంక్షలు

### జనగణన - 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

### మర్యాద పూర్వకంగా కలిసిన డోర్స్ అధికారులు

రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 22 (జనం సాక్షి); జనగణన -2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించి, రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. జనగణన-2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9వ తేదీన ముగియగా, రాష్ట్రస్థాయిలో కచ్చితత్వ వివరాల నమోదు, ప్రక్రియ సరిగా పూర్తి చేయడం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ రాజన్న సిరిసిల్ల (డోర్స్) తరపున జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో డోర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అఫ్జల్ బేగం,సీపీఓ శ్రీనివాసాచారి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా మాఫియాపై బిఆర్ఎస్ వి ఫిర్యాదు..

### జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రాయితీ అమలు చేయాలి

### పొన్నం అనిల్ కుమార్ గౌడ్



**కరీంనగర్ టౌన్, జూన్ 22 ( జనం సాక్షి)** కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి పేద ప్రజలను దోచుకుంటున్నాయని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు జిల్లా విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక వినతిపత్రాన్ని జిల్లా విద్యాధికారి ( డిఈఓ)కి అందజేశారు. పొన్నం అనిల్ కుమార్ గౌడ్‌తో కలిసి బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ ధ్యాస మధుసూదన్ రెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయం బిఆర్ఎస్ వి ఇన్‌చార్జ్ చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, రాష్ట్ర నాయకులు పటేల్ శ్రవణ్ రెడ్డి, ఆరే రవి గౌడ్, సోమిరెడ్డి రాజా నరేష్ రెడ్డి, పొన్నం శ్రీకాంత్ గౌడ్, రవి నాయక్ మున్నా, ఎల శేఖర్ బాబు, విక్రమ్, పటేల్ సుధీర్ రెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మాడిశెట్టి అజయ్, వినోద్, దినేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో నోటు పుస్తకాలు, యూనిఫార్ములు, స్టేషనరీ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని డిఈఓ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే డిఫెన్స్ అకాడమీల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కరీంనగర్‌లో కొంతమంది ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తూ విద్యా మాఫియాను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాలపై పూర్తి ఆధారాలతో కూడిన నివేదికను త్వరలో డిఈఓకు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో శాంతియుత ఆందోళనలు చేపడతామని, అవసరమైతే నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విద్యాశాఖకు ఇప్పటివరకు మంత్రి లేకపోవడం కూడా బాధాకరమని అన్నారు.

అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ అమలు చేయాలని డిఈఓ ను కోరగా, ఇప్పటికే అలాంటి ఆదేశాలు జారీ చేశామని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే సంబంధిత పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఈఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు. జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఫీజు రాయితీ అమలయ్యే వరకు బిఆర్ఎస్ వి అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఇప్పలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

### 320 మందికి ఆరోగ్య పరీక్షలు



శంకరపట్నం (జనంసాక్షి): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఏ ఫౌండేషన్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బోలెడ్ల కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైద్య నిపుణులు డాక్టర్ ఎండి వాజియోద్దీన్ (ఃఔ.జ.నా., అ.ఖ.ఊ.ఃః) మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకొని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. యోగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ మొహమ్మద్ ఉస్తాద్ అహ్మద్, డాక్టర్ మొహమ్మద్ ఇమాదుద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 320 మందికి రక్తపోటు (బీపీ), సాధారణ ఆరోగ్య పరీక్షలు, 250 మందికి మధుమేహం (షుగర్) పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండి మహమ్మద్ రహీముద్దీన్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన ఏఏ ఫౌండేషన్ క్లినిక్ సేవలను గ్రామస్తులు అభినందిస్తూ, ఇటువంటి ఆరోగ్య శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరారు.

# ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కరీంనగర్ టౌన్ జూన్ 22 ( జనం సాక్షి)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ల ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలుసుకుంటూ వివిధ యోగాసనాలను అభ్యసించారు.కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. నితిన్ పాఠక్, యోగా శిక్షకుడు టీ. కరుణాకర్ హాజరై విద్యార్థులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను పెంపొందిస్తుందని తెలిపారు. సూర్యనమస్కారాలు, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం, వజ్రాసనం, ప్రాణాయామం వంటి యోగాసనాలను ప్రదర్శించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్జున్, ఎలిజబెత్ రాణి, రాజేందర్,



వెంకటేశ్వర్లు, తిరుపతి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. యువతలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, జేఏసీ చైర్మన్ కే. సురేందర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి. శ్రీనివాస్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో మహమ్మద్ రఫీ అహ్మద్‌కు ఘన సన్మానం

**సిరికొండ జూన్ 22 (జనంసాక్షి):**

సిరికొండ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రఫీ అహ్మద్‌కు సోమవారం మండల పంచాయతీ కార్యదర్శులు, మండల సిబ్బంది ఘన సన్మానం నిర్వహించారు. పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ మహమ్మద్ రఫీ అహ్మద్ నాయకత్వంలో మండల అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం మహమ్మద్ రఫీ అహ్మద్ మాట్లాడుతూ తనకు అందించిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## విద్యార్థులు విద్యా, క్రీడలపై దృష్టి సారించాలి:సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి

**సిరిసిల్ల టౌన్ జూన్ 22 (జనం సాక్షి)**



యువత గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని,మాదకద్రవ్యాలు అనేక దుష్పరిణామాలను కలిగిస్తాయని డి,ఎస్పి నాగేంద్రా చారి అన్నారు సిరిసిల్లలోని గీతా నగర్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా ఎస్పీ భగవత్ బి, గీతే ఆదేశాల మేరకు విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి నాగేంద్ర చారి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నివారణ పై అవగాహన కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ విద్యా, క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలపై విద్యార్థులు దృష్టి సారించి ఉన్నతులుగా ఎదగాలన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. విద్యార్థులచే పోలీస్ అధికారులు, సిబ్బంది అధ్యాపకులు డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం గానీ విక్రయాలకు పాల్పడితే ఈగల్ ఫోర్స్ హెల్ప్ లైన్ నెంబర్ 87126711 లేదా సమీప పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి,ఐ శ్రీనివాస్ ఎస్,ఐ నాగరాజు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల కోసం పాటు పడే రైతు ను రాజు చేసే ప్రభుత్వం దేశం లోనే కాంగ్రెస్ పార్టీ మాత్రమే

**ముస్తాబాద్ జూన్ 22 (జనంసాక్షి)**



ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే 1లక్ష కోట్లకు పైగా రైతులకు అందించింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రమే . రైతులకు అధికారం లో కి రాగానే రుణ మాఫీ చేస్తాం అని మాట ఇచ్చిన ప్రకారం 2లక్షల వరకు రుణమాఫీ చేసి చూపించిన ఘన తముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది . మీ హయాం లో రైతుల కోసం వచ్చిన ట్రాక్టర్ లను అమ్ముకున్న మీరు ఆ రోజు వారి వేస్తే ఉరి అన్న మీరు మీ పాలనలో రైతులకు బేడీలు వేసిన మీరు ఈ రోజు రైతుల గురించి మాట్లాడటం సిగ్గు చేటు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ లో పని ముట్లు అందిస్తున్నాం అన్నారు. రైతులకు లాభ దాయకమైన పంటల కోసం కూడా అవసరమైన సబ్సిడీ ఇస్తున్న ఘనత మాది రైతు భాంధవుడు రేవంత్ రెడ్డి గారి పైన అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ రంజాన్ నరేష్ గోపాలపల్లి ఉపసర్పంచ్ వేణు సీనియర్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి నాయకులు మిడిదొడ్డి మామిండ్ల ఆంజనేయులు భాను బండారి సాయి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడి జ్ఞాపకార్థం రూ.1.50 లక్షలతో వంటశాల నిర్మాణం

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావుట్ల నర్సయ్య సేవాభావం

**సిరికొండ జూన్ 22 (జనంసాక్షి):**




తాను విద్యను అభ్యసించిన పాఠశాల అభివృద్ధికి చేయూతనందిస్తూ సిరికొండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, సత్య శోధక్ పాఠశాల వ్యవస్థాపకులు రావుట్ల నర్సయ్య మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. తన తమ్ముడు రావుట్ల చిన్న నర్సయ్య జ్ఞాపకార్థం సిరికొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1.50 లక్షల వ్యయంతో నూతన వంటశాల నిర్మాణం చేయించారు.రావుట్ల నర్సయ్యతో పాటు ఆయన తమ్ముడు రావుట్ల చిన్న నర్సయ్య కూడా ఇదే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. తాము చదివిన పాఠశాల పట్ల ఉన్న అనుబంధం, కృతజ్ఞతాభావానికి గుర్తుగా ఈ వంటశాల నిర్మాణం చేపట్టడం విశేషం. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాల తయారీ, నిర్వహణ మరింత పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా జరిగేలా ఈ నిర్మాణం ఉపయోగపడనుంది. విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన రావుట్ల నర్సయ్య స్థాపించిన సత్య శోధక్ పాఠశాల ప్రస్తుతం మండలంలోనే ఉత్తమ విద్యాసంస్థల్లో ఒకటిగా విజయవంతంగా కొనసాగుతోంది. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల విశేష ఫలితాలు సాధిస్తోంది. ప్రతి సంవత్సరం విద్యార్థులు ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందుతూ పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నారు.అంతేకాకుండా సత్య శోధక్ ఫౌండేషన్ ద్వారా విద్య, సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి విశేష సేవలందిస్తున్నారు. పేద విద్యార్థులకు ప్రోత్సాహం, ప్రతిభావంతులకు సహాయం, అవసరమైన వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తూ ఫౌండేషన్ ప్రజల మన్ననలు పొందుతోంది.తమ్ముడి జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలుపుతూ విద్యార్థుల సంక్షేమం కోసం వంటశాల నిర్మించడం అభినందనీయమని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పేర్కొన్నారు. తాము చదివిన పాఠశాలకు తిరిగి సేవ చేయడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది రావుట్ల నర్సయ్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భూమి విరాసత్, పాస్ బుక్ కోసం కలెక్టరేట్‌లో కోరుట్ల బాధితుడి ఆవేదన ?

## 'ప్రజావాణి'లో జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు

**కోరుట్ల జగిత్యాల, జిల్లా జూన్ 22(జనంసాక్షి):**

తమకు అనాదిగా వస్తున్న లావణ్య పట్టా భూమికి సంబంధించి పాస్ బుక్ ఇవ్వకుండా అధికారులు సంవత్సరాలుగా తిప్పించుకుంటున్నారని, దయచేసి తన భూమిని విరాసత్ (మ్యుటేషన్) చేసి కొత్త పాస్ బుక్ ఇప్పించాలని కోరుట్లకు చెందిన గట్ల శ్రీనివాస్ అనే బాధితుడు జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ గారికి వినతిపత్రం సమర్పించారు.

**బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం:**

కోరుట్ల పట్టణానికి చెందిన గట్ల శ్రీనివాస్ (తండ్రి: సత్యనారాయణ) అనే వ్యక్తికి కోరుట్ల పట్టణ శివారులోని సర్వే నెంబర్లు 861, 862 లలో 2 ఎకరాల 26 గుంటల పట్టా భూమి కలదు. ఇందులో మామిడి, జామ తోట ఉంది. ఈ భూమి అనాదిగా వారి తండ్రి గట్ల సత్యనారాయణ పేరిట ఉంది. తండ్రి పేరిట ఉన్న ఈ తోట భూమిని, అతని కొడుకైన గట్ల శ్రీనివాస్ పేరిట విరాసత్ చేసి కొత్త పాస్ బుక్ మంజూరు చేయాలని కోరుతున్నారు.

**ఆఫీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు:**

గతంలో వారి తండ్రి గారు పాస్ బుక్ కోసం రెవెన్యూ ఆఫీస్ చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదు. గత 2013 ఏప్రిల్ 02న జరిగిన రెవెన్యూ సదస్సులలో కూడా దరఖాస్తు చేసుకోగా (రసీదు నెం: 63343), 45 రోజులలో పాస్ బుక్ ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జూన్ 20, 2025న ఆన్‌లైన్ ద్వారా (టోకెన్ నెం: 18090110346) దరఖాస్తు చేసుకుని రెవెన్యూ ఆఫీసులో స్వయంగా పత్రాలు అందజేసినా ఎలాంటి పురోగతి లేదన్నారు.పహాణీలు, భూభారతి దరఖాస్తు, పూర్వపు



రసీదులను జత చేస్తూ.. తహశీల్దార్, కోరుట్ల గారికి కూడా నకలు పంపుతూ నేడు జగిత్యాల కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ గారికి నేరుగా విన్నవించుకున్నారు. స్పందించిన కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితుడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# జూలై 6 వరకు అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,జూన్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఐసీడీఎస్ రామగుండం ప్రాజెక్టులో 4 పోస్టులు, ఐసీడీఎస్ పెద్దపల్లి ప్రాజెక్టులో 17 పోస్టులు, ఐసీడీఎస్ మంథని ప్రాజెక్టులో 43 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు. హెచ్టిటిపిఎస్//మిస్ టీజీ డబ్ల్యూ డి సి డబ్ల్యూ. ఎన్ ఐ సిఇన్ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జూలై 6, 2026 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామం లేదా మున్సిపల్ వార్డుకు చెందిన స్థానిక మహిళలై ఉండాలని, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. 01-07-2026 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయని పేర్కొన్నారు. వినికిడి యంత్రాల సహాయంతో వినగలిగే హెచ్‌హెచ్ (హియరింగ్ హ్యాండ్ క్యాప్) అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్‌సీ మెమో (వయస్సు ధృవీకరణ పత్రం), జనన ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్, దివ్యాంగుల సదరం సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రం, అనాథ ధృవీకరణ పత్రం తదితర పత్రాలను జతపరచాలని సూచించారు. ప్రజావాణి లేదా



కార్యాలయాల్లో నేరుగా సమర్పించిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ఈ నియామక ప్రక్రియను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలపై కేరింగ్ ఎక్కువ

**- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**

**-ఊషన్నపల్లి పాఠశాలలో పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కుల పంపిణీ**

**కాల్వ శ్రీరాంపూర్,జూన్ 22(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పాటు పిల్లలపై కేరింగ్(శ్రద్ధ)ఎక్కువగా ఉంటుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల పిల్లలకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఆయా గ్రామాలకు సంబంధించిన పిల్లలు మాత్రమే వస్తారని, అందువల్ల ఆ పాఠశాలల్లో పరిమిత సంఖ్యలో పిల్లలు ఉంటారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి తరలించడం వల్ల పిల్లల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, అక్కడ ఒక్కో తరగతికి 40 నుంచి 50 వరకు పిల్లలు ఉండడం వల్ల ఒక్క టీచర్ అంతమందిని చూడడం కష్టమవుతుందని, అదే ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో తరగతికి 15 నుంచి 20 మంది మాత్రమే పిల్లలు ఉంటారని అందువల్ల ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ (కేరింగ్) తీసుకుంటున్నారని, అందుకే ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యధిక ఫలితాలు వస్తున్నాయని ఈర్ల సమ్మయ్య తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశాఖ డైరెక్టర్ నుంచి జాయింట్ డైరెక్టర్, డీఈవో, ఏఎంఓ, డిఆర్పిల బృందం, ఎంఈఓ, ఎంపీడీవో, కాంప్లెక్స్ హెచ్ఎంలు అనుక్షణం అక్కడి బోధన తీరును పర్యవేక్షిస్తారని, ఉపాధ్యాయులు, విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచడమే కాకుండా అద్భుతమైన బోధన జరిగేలా చూస్తున్నారన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలు అత్యధిక ఫలితాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. కొన్ని పాఠశాలలు, కొందరు వ్యక్తుల స్వప్రయోజనం కోసం ఏర్పాటు చేసుకున్నవని, ప్రభుత్వ పాఠశాలలు మాత్రం ప్రజలకు సేవ చేసే నిమిత్తం, పిల్లల సర్వతోముఖాభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడ్డాయని ఆయన అన్నారు. కొందరు ఏజెంట్లను పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలపై దుష్ప్రచారం చేస్తున్నారని, తల్లిదండ్రులు వారి మాయమాటలు నమ్మి మోసపోకూడదని, వేలాది రూపాయల డబ్బులు వృధా చేసుకోకూడదని ఆయన కోరారు. తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ఆయన కోరారు. గత విద్యా సంవత్సరంలో ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలందరూ 90 శాతం పిల్లలు డిస్టింక్షన్లో, మిగతా 10 శాతం పిల్లలు ఫస్ట్ క్లాస్లో పాస్ అయ్యారని గుర్తు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

### పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లేజర్ పద్ధతిలో

# అర్షమొలలల శస్త్ర చికిత్సలు విజయవంతం

## - డాక్టర్ కే శ్రీధర్ సూపరిండెంట్

**పెద్దపల్లి,జూన్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం లేజర్ పద్ధతి ద్వారా అర్షమొలలల ఆపరేషన్ నిర్వహించడం జరిగిందనీ ఆసుపత్రి సూపరిండేంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలో సాధారణంగా పైల్స్ ఆపరేషన్లు జరుగుతూ ఉంటాయి, కానీ లేజర్ పద్ధతిలో శస్త్ర చికిత్స చేయడం ఇదే మొదటిసారి అన్నారు. ఈ రకమైన సర్జరీలో కోత మరియు కుట్టు అనేవి ఉండవు. నొప్పి కూడా తక్కువగా ఉంటుంది. రెండు రోజులలో పేషెంట్ తన యొక్క అన్ని పనులు చేసుకోగలడు. ఈ తరహా వైద్యం కార్పొరేట్ వైద్యం కరీంనగర్ లోనే చాలా తక్కువ ఆసుపత్రులలో ఇలాంటి సర్జరీలు నిర్వహిస్తారు. మరియు ఈ రకమైన సర్జరీలో ప్రభుత్వ ఆసుపత్రులలో చేయడం చాలా అరుదు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంతటి గణనీయమైన అభివృద్ధికి కారణమైన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ఐఏఎస్ కి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రజలు పెద్దపల్లి జిల్లా ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న అధునాతనమైన సేవలను వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ తెలిపారు.



# రైతులకు, వినియోగదారులకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చూసుకోవాలి

**- ఈదురుగాలుల పట్ల విద్యుత్ శాఖ వారు అప్రమత్తంగా ఉండాలి**

**- రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి**

**- నకిలీ విత్తనాలపై నిఘా పెట్టాలి**

**- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి,జూన్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో మరియు జిల్లా సహకార అధికారి అలాగే ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వానాకాలం సీజన్ పట్ల ముందస్తుగా సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వానాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ అధికారులు మరియు విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే విజయరమణ రావు సూచించారు. నియోజకవర్గంలో అవసరమైన కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అలాగే వానకాలంలో ఈదురు గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటాయని వాటిని దృష్టిలో ఉంచుకొని రైతులకు మరియు వినియోగదారులకు ఎలాంటి అంతరాయాలు లేకుండా చూసుకోవాలి తెలిపారు. పెద్దపల్లి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నూతనంగా నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డు లో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటిని సురక్షితమైన, అనువైన ప్రదేశాల్లోకి మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించడం జరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని నియోజకవర్గంలో ఎలెక్ట్రిక్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచనలు చేశారు. వానాకాలం సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు మరియు విత్తనాలు సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వ విప్ విజయరమణ రావు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు అందరూ ముందస్తు ప్రణాళికలతో వ్యవహరించి రైతన్నలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మార్కెట్లో నకిలీ విత్తనాలపై నిఘా ఉంచి వాటి అమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాల బారిన పడకుండా



చూసుకోవాలని ఆదేశించారు. విత్తనాలు అనేవి నిబంధనలకు అనుగుణంగా సజావుగా అమ్మకాలు సాగేలా చర్యలు తీసుకోవాలని అలాగే రైతులు కేంద్రాల వద్ద ఇబ్బంది పడకుండా డిజిటల్ ఎంట్రీలు, స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని డిసివో శ్రీమాల కి విజయరమణ రావు గారు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, విద్యుత్ శాఖ ఎస్.ఈ గంగాధర్ డి.ఈ రాజబ్రహ్మ చారి, , ఎ.ఈ లు, ఎ.డి.ఈ లు, పాక్స్ కార్యదర్శులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ప్రత్యేక తనిఖీలు ..

## అపరిశుభ్ర వంటగదులు, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఇటీవల గోదావరిఖనిలో నమోదైన ఫుడ్ పాయిజనింగ్ ఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ప్రత్యేక ఆహార భద్రత తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ (ఇన్‌చార్జ్) అంకిత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 10 రెస్టారెంట్లు, బేకరీలను పరిశీలించారు.
తనిఖీలలో బాలాజీ వికాస్ స్వీట్ హౌస్, తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్, దసరా దావత్ రెస్టారెంట్, ఎస్ఏ అన్‌లిమిటెడ్ కేఫ్ అండ్ బేకర్స్, వాసంతి లైవ్ కిచెన్, ఏకే మల్టీబైట్స్ బేకర్స్, దియా ఫ్యామిలీ రెస్టారెంట్ (పన్నూర్), జాయికా మండీ హౌస్, బేకర్స్ డిలైట్ ది లైవ్ కేక్ షాప్, డేనియల్స్ కేక్ షాప్‌లను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్ని ఆహార వ్యాపార సంస్థల్లో ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. పలు రెస్టారెంట్లలో ఆహార పదార్థాల తయారీలో ఉపయోగిస్తున్న రంగులను పరిశీలించిన అధికారులు, అనుమానాస్పదంగా గుర్తించిన ఆహార రంగులను వెంటనే స్వాధీనం చేసుకుని పారవేశారు. వాటితో తయారైన ఆహార పదార్థాలను కూడా నిర్వీర్యం చేశారు. అత్యంత ఆందోళనకరంగా ఎస్ఏ అన్‌లిమిటెడ్ కేఫ్ అండ్ బేకర్స్ వంటగది పూర్తిగా అపరిశుభ్రంగా, అనారోగ్యకర పరిస్థితుల్లో ఉన్నట్లు గుర్తించారు. పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడంపై యాజమాన్యానికి నోటీసు జారీ చేసి, గుర్తించిన లోపాలను సరిదిద్దేందుకు ఒక వారం గడువు ఇచ్చారు. అలాగే జాయికా మండీ హౌస్‌లో వినియోగిస్తున్న మయోనైస్ ముడి గుడ్లతో తయారు చేసినదిగా అనుమానం వ్యక్తం కావడంతో, ప్రయోగశాల పరీక్షల కోసం నమూనాలను సేకరించారు. ఆహార భద్రతా నిబంధనల ప్రకారం ముడి గుడ్లతో మయోనైస్ తయారీ నిషేధితమని అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ రవి

**కథలాపూర్ జూన్ 22 (జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ సిరికొండ పాఠశాలలో సోమవారం రోజున మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ శ్రీముదం రవి మరియు సెక్రటరీ సౌజన్య ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలని ,విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,జూన్ 22(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి, డిఆర్ఓ రాజేశ్వరి లతో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన నోముల రాజేశ్వర్ రెడ్డి తమ ఇంటిని ఆన్లైన్లో నమోదు చేసేందుకు దరఖాస్తు చేసుకోగా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తమ పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు రామగుండం గౌతమినగర్ కు చెందిన డి కాశయ్య మల్కాపురం గ్రామంలో సర్వేనెంబర్ 125/3 లో గల 20 ఎకరాల భూమి గతంలో ఎక్స్ సర్వీస్ మెన్ కోసం 1981 లో కేటాయించడం జరిగిందని , దీనిలో ఎటువంటి ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అనుమతి ఇవ్వరాదని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీవో పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన వేముల నర్సమ్మ సర్వే నెంబర్ 474/1 లో ఎకరం భూమి ఉందని , తన భూమిని కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని, తన భూమి జోలికి ఎవరు రాకుండా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఓదెల కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని సూర్య నగర్ కు చెందిన ఆర్. రాధ తన కుమారుడికి ప్రభుత్వ విద్యా సంస్థలోని హాస్టల్లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అందే సురేష్ నియామకం..

### శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..



**చిగురుమామిడి జూన్ 22(జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా ఇందుర్తి గ్రామానికి చెందిన అందే సురేష్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అందే సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు,నాయకుడికి గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. మండల అధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు సురేష్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డిని అందే సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ శాలువాలు కప్పి సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎనిమిది సంవత్సరాల పాటు తనకు సహకరించిన కార్యకర్తలకు,నాయకులకు తిరుపతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్,వర్కోలు సంతోష్ కుమార్,కక్కెర్ల వెంకటేశం గౌడ్,పొన్నం ప్రశాంత్, ఎనగందుల శివకుమార్,కొమ్ము సందీప్,చేన్నవేణి మల్లయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి జూనియర్ కళాశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం

**పెద్దపల్లి,జూన్ 22(జనంసాక్షి) :**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగా మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ డిజిపి ఆదేశానుసారం, రామగుండం సిపి సూచనల మేరకు సోమవారం స్థానిక పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గాయత్రి జూనియర్ కాలేజ్ నందు అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈకార్యక్రంలో పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించి, ప్రతి విద్యార్థి ఉత్తమమైన లక్షాలను ఎంచుకొని వాటిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి సిఐ కే. ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ కె నరేష్ లు పాల్గొన్నారు.




# డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి: ఎస్సై తాడవేని శ్రీనివాస్

**రామగిరి జనంసాక్షి**
విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ సూచించారు. సోమవారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం విద్యార్థుల బంగారు భవిష్యత్తును దెబ్బతీస్తుందని అన్నారు. మాదకద్రవ్యాల అలవాటు వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా, చట్టపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా కుటుంబ, సామాజిక సంబంధాలు దెబ్బతిని జీవితంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో ఏర్పడే దుష్పరిణామాలు, ఆరోగ్యపరమైన నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సరదాగా ప్రారంభించే ఈ అలవాటు క్రమంగా వ్యసనంగా మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యాసంస్థల్లో డ్రగ్స్ ప్రభావం లేకుండా ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# నేడు రైతు వేదికలో విత్తన మేళ

**- సద్వినియోగం చేసుకోవాలి**

**- మండల వ్యవసాయాధికారి,సీఈవో, పైడితల్లి సంతోష్**

**సుల్తానాబాద్,జూన్ 22(జనంసాక్షి) :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు మండలంలోని కాట్నపల్లి రైతు వేదికలో విత్తనాల మేల నిర్వహించడం జరుగుతుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి, సీఈఓ బూర్గు సంతోష్ తెలిపారు.ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు రకాల వారి ప్రోత్సాకాలపై అవగాహన కల్పిస్తూ, అమ్మకానికి సిద్ధంగా ఉన్నటువంటి ఏడు రకాల వరి విత్తనాల కొనుగోలుపై సమావేశంలో పలు సూచనలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఇట్టి సదవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకొని సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి, సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవో బూరుగు సంతోష్ తెలిపారు.

## ప్రభుత్వ విప్ విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్,బీజేపీ నాయకులు



**సుల్తానాబాద్,జూన్ 22(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని, పూసాల 13,14,15 వార్డులకు చెందిన బీజేపీ బీఆర్ఎస్ పార్టీలకు చెందిన చొప్పరి శ్రీను (ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు), ఉస్తం లక్ష్మీనారాయణ, కంకణల సతీష్ ముదిరాజ్ సంఘం కార్యదర్శి, కంకణాల శ్రీనివాస్, కలవేణి శంకర్, కంకణాల రాకేష్, బొజ్జ రాజు, బండి రాజు కుమార్, చొప్పరి సంతు, సాయి తో పాటు 25 మంది బిఆర్ఎస్ డ బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేగోళం పద్మ అబ్బయ్యగౌడ్,సిద్ద తిరుపతి,గాదాసు మంజుల రవి,తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగంపై..

## - విద్యార్థులకు అవగాహన సదస్సు..

**గోదావరిఖని, జనంసాక్షి:**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం..అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం మిలీనియం హాల్‌లో సచ్‌దేవా పాఠశాల విద్యార్థులు సుమారు 200 మందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ రమేశ్,రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులతో పరస్పరం చర్చించి మాదకద్రవ్యాల వినియోగం, దాని దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.

## ఎన్టీపీసీలో ముగిసిన కంప్యూటర్ శిక్షణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఎన్‌టిపిసి రామగుండం సిఎస్ఆర్ చొరవ కింద నిర్వహించిన రెండు నెలల సర్టిఫైడ్ కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం, సాయి సేవా సమితి సమీపంలోని వృత్తి విద్యా శిక్షణా కేంద్రంలో సోమవారం విజయవంతంగా ముగిసింది.దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్యఅతిథిగా ముగింపు కార్యక్రమానికి విచ్చేశారు.ఈ సందర్భంగా దీప్తి మహిళా సమితి (డిఎంఎస్) సీనియర్ సభ్యులు, అధ్యాపక బృందం, సిఎస్ఆర్ ప్రతినిధులు,కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులు పాల్గొన్నారు.స్థానిక యువతలో ఉపాధి అవకాశాలను,డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించే లక్ష్యంతో ఎన్‌టిపిసి రామగుండం సిఎస్ఆర్ విభాగం, దీప్తి మహిళా సమితి (డిఎంఎస్) సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమంలో డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ (డిసిఎ) మరియు డిప్లొమా ఇన్ కంప్యూటరైజ్డ్ ట్యాలీ విత్ జిఎస్‌టి కోర్సులను అందించి, పాల్గొనేవారికి ఆచరణాత్మక మరియు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అందించారు.సమావేశాన్ని ఉద్దేశించి రాఖీ సమంత ప్రసంగిస్తూ పాల్గొన్నవారి కృషిని, అంకితభావాన్ని రాఖీ సమంత అభినందించారు.ఈ కార్యక్రమం ఎన్‌టిపిసి రామగుండం సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా సామాజిక అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి,యువత సాధికారత పట్ల కనబరుస్తున్న నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.






# పద్మశాలి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-ఈనెల 26న చలో హైదరాబాద్ సదస్సు**

**-రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ**

**పెద్దపల్లి,జూన్ 22(జనంసాక్షి) :**
తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సును దిగ్విజయం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఈగ వేంకటేశ్వర్లు రూపొందించిన చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు.అనంతరం పెద్దపల్లి జిల్లా టిపియుఎస్ అధ్యక్షులు కొనిపాక సారయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు సింగరేణి,ఎన్టీపీసీ,అల్ట్రాటెక్, ఆర్టీసీ,ఎన్పిడిసిఎల్,జాతీయ బ్యాంకులు,ఎల్ఐసి వంటి పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ సదస్సులో సంఘం ద్వారా చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలపై సమీక్షించడంతో పాటు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై లోతుగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ గౌడ ఆంజనేయులు,ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్,ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ,ప్రాథమిక సభ్యులు ఆడెపు రవికుమార్,బండారి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్

**- కాంగ్రెస్ ప్రభుత్వంలో వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యం**

**7వ వార్డులో విద్యుత్ స్తంభాలు, కొత్త మీటర్లు, నల్లా కనెక్షన్ల ఏర్పాటు.**

**కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్**

**సుల్తానాబాద్,జూన్ 22(జనంసాక్షి) :**



పేద ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ స్పష్టం చేశారు.సోమవారం పట్టణంలోని 7వ వార్డులో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహాయ సహకారాలతో, మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, కమిషనర్ రమేష్ ఆదేశాల మేరకు వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఏడవ వార్డు కౌన్సిలర్,ఉట్ల వర ప్రదీప్ పేర్కొన్నారు.వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, కొత్త విద్యుత్ మీటర్ల కనెక్షన్లు, ప్రజల తాగునీటి అవసరాల కోసం నల్లా కనెక్షన్ల ఏర్పాటును పూర్తి చేసినట్లు తెలిపారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు.ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్ విజయరమణారావు సహకారంతో వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఉట్ల వరప్రదీప్ తెలిపారు. వార్డు ప్రజలు అభివృద్ధి పనుల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ,ఈ,శ్వర్ కు స్థానిక కౌన్సిలర్ వరప్రదీప్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఏడవ వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.



# సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాను సందర్శించిన సోనీ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజీ) వైస్ చైర్ పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, యువజన సేవల కమిషనర్ అకోయిజం సోనీ బాలాదేవి సోమవారం సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె క్రీడాకారులు, క్రీడా శిక్షకులు, క్రీడా శాఖ అధికారులతో సమావేశమై గ్రామాలు, పట్టణాలు,సింగరేణి బొగ్గు గని ప్రాంతాల్లో క్రీడలను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని ఆమె సూచించారు.అనంతరం రామగుండంలోని సింగరేణి అతిథిగృహం (గెస్ట్‌హౌస్) ప్రాంగణాన్ని సందర్శించిన సోనీ బాలాదేవి పారిజాత (పారిజాతం) మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తన మద్దతును తెలిపారు.ఈ సందర్భంగా



సింగరేణి అటవీ విభాగం చేపడుతున్న హరితహారం,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్,డిప్యూటీ జనరల్ మేనేజర్ (అటవీ) భానోత్ కర్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థకు చెందిన డిప్యూటీ డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు, క్రీడాశాఖ అధికారులు,సిబ్బంది,ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.క్రీడల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని, యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సోనీ బాలాదేవి తెలిపారు. సోనీ బాలదేవి సింగరేణి సి అండ్ యండి డాక్టర్ బుద్ద ప్రకాష్ జ్యోతి సతీమణి, ఐఎఫ్‌సీ అధికారిగా స్పోర్ట్స్ అభివృద్ధిలో రాష్ట్రంలో కీలక పాత్రను పోషిస్తున్న సోనీ బాలదేవి సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంను తన ప్రత్యేక బృందంతో కలిసి సందర్శించారు.ఈమె వెంట జీఎం డి.లలిత్ కుమార్ ఉన్నారు.